సంపుటి :02 సంచిక :131 పేజీలు :04 వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com Voice of the people

శనివారం 12, జూలై 2025



## సైబర్ సెక్యూరిటీ బ్యూరో
# ఏసీపీగా గిరికుమార్

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో వరంగల్ విభాగం ఏసీపీగా గిరికుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు. గిరికుమార్ గతంలో వరంగల్ డివిజన్ ఏసీపీగా పనిచేసారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ అధికారులు, సిబ్బంది నూతన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏసీపీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పాగుచ్ఛాలను అందజేసి అభినందనలు తెలిపారు.

- అక్షరదర్బార్, హనుమకొండ




## మద్యం సేవించి
# వాహనం నడిపి చిక్కుల్లో పడొద్దు

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

04



# అమ్మతల్లీ.. నీకు బోనమే..!

తెలంగాణలో బోనాల పండుగకు వేళాయె..

- ఊరూరా గ్రామదేవతలకు నైవేద్యాలు, ఊరేగింపులు
- మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మను కొలుస్తూ పారవశ్యం
- ఇంటింటా సందడే సందడి

03

తెలంగాణలోని పట్టణాలు, గ్రామాలు ఈ ఆషాఢ మాసంలో మహంకాళి, మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ రూపాలకు భక్తులు బోనాలు సమర్పిస్తారు. ఏటా జూలై-ఆగస్టు మధ్య జరిగే ఈ పండుగ తెలంగాణ సమాజ ఆధ్యాత్మిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తుంది. 1813లో ప్లేగు వ్యాధి నివారణ కోసం సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో మొదలైన ఈ సంప్రదాయం నేటికీ కొనసాగుతూ లక్షలాది మంది భక్తులను ఆలయాలకు ఆకర్షిస్తోంది. వేపాకులు, పసుపు, కుంకుమ, బియ్యం, బెల్లంతో రూపొందించే పవిత్ర నైవేద్యమైన బోనం కుండలను సంప్రదాయ చీరెల్లో అలంకరించిన మహిళలు తలపై మోసుకుంటూ ఊరేగింపుగా దేవాలయాలకు తీసుకెళ్తారు. భక్తులు జానపద డప్పులు, డ్రమ్స్ మ్రోగించగా, పోతరాజు దళాలు దేవత ఉగ్రతను సంహరిస్తూ ఉత్సాహభరిత నృత్యాలతో వీధులను కుదిపేస్తాయి. హైదరాబాద్‌లో లష్కర్ బోనాలు, గోల్కొండ కోట జగదాంబ ఆలయం, బల్కంపేట ఎల్లమ్మ ఆలయం, లాల్ దర్వాజ మాతేశ్వరి ఆలయం వంటి ప్రధాన దేవాలయాలు ఈ నెలంతా భక్తజన సంద్రాలతో నిండిపోతున్నాయి. బోనాలు కేవలం మతపరమైన పండుగ మాత్రమే కాకుండా, తెలంగాణ గర్వాన్ని, ప్రజల ఆత్మీయతను ప్రతిబింబించే సమాజ పండుగగా ప్రతీ తరానికి వారసత్వంగా కొనసాగుతోంది.

– అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

## గ్రేటర్ ప్రెస్ క్లబ్‌లో
# రక్త పరీక్షలు

మెగా హెల్త్ క్యాంపునకు ఏర్పాట్లు



04




- రెండు యూరియా బస్తాలకు ఒక నానో యూరియా బాటిల్ లింకు
- ఒక నానో యూరియా బాటిల్ ఎమ్మార్పీ రూ.225
- విధి లేని పరిస్థితుల్లో రైతులు నానో యూరియా కొనుగోలు
- లింకు విక్రయాలతో ఆర్థికంగా అదనపు భారం పడుతుందని ఆవేదన

04

## పీఏసీఎస్ ల్లోనూ యూరియా లింకు అమ్మకాలు

# లింకు భారం

ఈ ఏడాది రైతులు యూరియా కొరత ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా ఖరీఫ్ సీజన్ ఆరంభం నుంచే తమను యూరియా కష్టాలు వెంటాడుతుండటం కర్షకులను కలవరపరుస్తోంది. ఇదే అదనుగా ఎరువుల వ్యాపారులు కొందరు కృత్రిమ కొరత సృష్టించి ఎమ్మార్పీ ఉల్లంఘిస్తున్నారు. యూరియా రేటు పెంచి అమ్ముతున్నారు. ఒక్కో యూరియా బస్తా ఎమ్మార్పీ 266.50కాగా రూ.300 నుంచి రూ.350 వరకు విక్రయిస్తున్నట్లు తెలిసింది. అంతేకాదు పురుగుమందులు, ఇతర ఎరువులను లింకు పెట్టి యూరియా అమ్ముతున్నారు. దీంతో అవసరం లేకపోయినా యూరియా కోసం లింకు పెట్టిన పురుగుమందులు ఇతర ఎరువులను కొనుగోలు చేయాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు. యూరియాను ఎమ్మార్పీ కంటే ఎక్కువ రేటుపై, లింకు పెట్టి అమ్మటం వల్ల ఆర్థికంగా రైతులపై అదనపు భారం పడుతుంది. ఈ క్రమంలో రైతులను ఆదుకోవాల్సిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పీఏసీఎస్)లు కూడా తమపై అదనపు ఆర్థిక భారం మోపుతుండటం పట్ల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

- అక్షరదర్బార్, పరకాల

# రవిహత్యపై మిస్టరీ



- బుగులోని గుట్ట మర్డర్ పై అనుమానాలెన్నో
- పినతండ్రిని హతమార్చిన కొడుకు?
- గుట్టలపై నిఘా ఉంచాలంటున్న స్థానికులు

02

## మృతుల కుటుంబాలకు
# ఆర్థిక సాయం అందజేత

అక్షర దర్బార్,రేగొండ: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుటుం బాలకు జిల్లా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించడం జరిగింది.జయశంకర్ భూపాలపల్లి జిల్లా మున్నూరు కాపు కుటుంబసభ్యుల అందరి సహకారంతో బాగిర్తిపేట లోని మున్నూరు కాపు కులానికి చెందిన తండ్రి కొడుకులు (సూర లింగయ్య వారి కుమారుడు సూర రాజయ్య ) కేవలం ఒక వారం వ్యవధిలో చనిపోవడం జరిగింది, భూపాలపల్లి జిల్లా మున్నూరు కాపు కుటుంబసభ్యుల అందరు సహకారంతో నిరుపేద కుటుంబానికి చెందిన వారికి 50 కేజీల బియ్యం, నెలకు సరిపడా నిత్యవసర



సరుకులు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా మున్నూరు కాపు కుటుం బ సభ్యులు కొటం రవి పటేల్,గుమ్మడి ప్రదీప్ పటేల్, గం దు రమేష్ పటేల్,అనంతుల సంపత్ పటేల్, సంకటి రవి పటేల్, కోసరి రాజు పటేల్, చల్ల సతీష్ పటేల్ పాల్గొన్నారు.

## సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏసీపీగా గిరికుమార్



అక్షరదర్బార్, హనుమకొండ: రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో వరంగల్ విభాగం ఏసీపీగా గిరికుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు. గిరికుమార్ గతంలో వరంగల్ డివిజన్ ఏసీపీగా పనిచేసారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ అధికారులు, సిబ్బంది నూతన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏసీపీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను అందజేసి అభినందనలు తెలియజేసారు.



# రవి హత్యపై మిస్టరీ

- బుగులోని గుట్ట మర్డర్ పై అనుమానాలెన్నో
- పినతండ్రిని హతమార్చిన కొడుకు?
- గుట్టలపై నిఘా ఉంచాలంటున్న స్థానికులు



మృతుడు పరుప రవి (ఫైల్)

అక్షరదర్బార్, రేగొండ: మండలంలోని తిరుమలగిరి గ్రామ శివారులోని పాండవుల గుట్ట, బుగులోని గుట్టల మధ్యలో భూపాలపల్లి మండలం కొంపెల్లికి చెందిన పరుష రవి (43) హత్యకు గురైన విషయం విధితమే. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాల్లోకి వెళ్తే.. భూపాలపల్లి మండలం కొంపెల్లి కి చెందిన పరుష రవి గొర్ల కాపరిగా జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి రేగొండ మండలం జూబ్లీనగర్ కి చెందిన లక్ష్మీతో పెళ్ళి కాగా వీరికి ఇద్దరు కుమారులు. అయితే లక్ష్మిని కుటుంబ కలహాలతో 15 సంవత్స రాల క్రితమే వదిలేశాడు. అనంతరం భూపాలపల్లి మండలం గుడాటి పల్లి గ్రామానికి చెందిన భర్త చని పోయిన రేణుకను రెండో వివాహం చేసుకోగా, అప్పటికే ఆమెకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. రవి, రేణుకలకు ఒక కుమారుడు జన్మించాడు. కొన్నాళ్ళు వీరి కాపురం సజావుగా సాగిన రవి మద్యానికి బానిసై రోజు మద్యం తాగుతూ రేణుకను వేధించేవాడు. దీంతో రేణుక మొదటి భర్త కుమారుడు శ్రీకర్ కు రవి కి వాగ్వాదం జరిగేది.ఈ విషయం పై గ్రామంలో ఎన్నో సార్లు పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీలు జరిగాయి. ఈ క్రమంలోనే శ్రీకర్.. తల్లిని వేధిస్తున్నాడనే నెపంతోనే పిన తండ్రి రవిపై కక్ష్య పెంచుకుని హత్య చేసిన్నట్లు తెలుస్తుంది.

### - మిస్టరీ మర్డర్..

హత్య పై అనుమానాలు మాత్రం బలంగా కనిపిస్తు న్నాయి. ఎక్కడో సుమారు 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న కొంపెల్లి గ్రామంలోని కుటుంబ తగాదా ఇక్కడ బుగులోని గుట్టల్లో అంతం కావడం మిస్టరీగా ఉంది. ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై 30 కిలోమీటర్లు ప్రయాణించి ఇక్కడి గుట్టల్లో మద్యం సేవించడం... ఆపై వాగ్వాదం జరిగి ఒకరిని తాడుతో ఉరి బిగించి హత్య చేయడం ఏంటని పలు వురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మద్యం సేవిం చడానికి భూపాలపల్లి సరిహద్దు ప్రాంతాలు ఎన్నో ఉ న్న ఇంత దూరం ద్విచక్ర వాహనంపై రావడం అను మానస్పదమేనని నలుగురు సాయం లేనిదే ఏ పని కాదని కొందరు గుసగుసలాడుతున్నారు. అయినా మృతుడు రవి శరీరంపై ఎటువంటి గాయాలు లేక పోగా మద్యం సేవిస్తే మైదాన ప్రాంతం కాకుండా డె డ్ బాడీ చెట్ల పొదల్లో దొరకడం,మద్యం సేవించిన ఆనవాళ్లు లభించకపోవడం ఈ మర్డర్ పలు అను మానాలకు తావిస్తుంది. అయినా పోలీసులు మాత్రం ఈ విషయాలపై ఎటువంటి సమాచారం విడుదల చేయలేదు.

### గుట్టలపై నిఘా ఉంచాలి.

**సురుగూరు శ్రీనివాస్ రెడ్డి, తిరుమలగిరి**

పర్యాటక ప్రాంతంగా, దైవ క్షేత్రాలుగా ఉన్న పాండవుల గుట్ట, బుగులోని కొండలను కొందరు వ్యక్తులు ఇలా అసాంఘిక కార్యకలాపాలకు వాడడం చరిత్రను దెబ్బతీస్తాయి. ఇక ముందెన్నడు ఇలాంటివి జరగకుండా అధికారులు పాండవుల గుట్ట, బుగులోని జాతర కొండలపై నిఘా ఉంచాలి.





## చెడు వ్యసనాలకు
# దూరంగా ఉండాలి

అక్షరదర్బార్, వాజేడు: యువత చెడు వ్యసనాలకు బానిస కాకూడ దని పేరూరు ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్ అన్నారు. ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు అభయ మిత్ర కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం శనివారం పేరూరు గ్రామంలోని నాగులమ్మ సెంటర్ లో నిర్వహించి యువతకు తగు సూచనలు, సలహాలు అందించారు. గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, డ్రైవింగ్ చేసే సమయంలో హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ బుక్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని సూచించారు. 18 సంవత్స రాలు నిండిన వారే వాహనాలు నడపాలని, లేనిపక్షంలో బండి యజమాని, నడిపే వ్యక్తిపై చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరిం చారు. ఫోక్సో చట్టంపైనా తగు సూచనలు, సలహాలు అందించారు. అత్యాచారం చేయడం చట్టరీత్యా నేరమని, అలాంటి విషయాలకు దూరంగా ఉండాలని సూచించారు.

## కాంగ్రెస్ పార్టీ దుగ్గొండి మండల నూతన కమిటీ ఎన్నిక

దుగ్గొండి అక్షర దర్బార్ : దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ నూతన మండల కమిటీని శనివారం ఎన్నుకున్నారు ఆ పార్టీ మండల అధ్య క్షుడిగా మల్లంపల్లి గ్రామానికి చెందిన చుక్క రమేష్





వర్కింగ్ ప్రెసిడెంట్ లుగా చెన్నారు కిరణ్ రెడ్డి, వలిగే నర్సిం గరావు, ఇంగోలి రాజేశ్వరరావు ప్రధాన కార్యదర్శిగా అజ్మీర రవీందర్ నాయక్, ఉపాధ్యక్షులుగా కామ శోభన్ బాబు, నల్ల వెంకటయ్య, కార్యదర్శిగా అమ్మ రోహిత్, ప్రచార కార్యదర్శిగా కూరతోట సురేష్, కోశాధికారిగా జంగిలి రవి, కార్యవర్గ సభ్యులుగా హుస్సేన్ పల్లి విరాట్, గిన్నే స్వామి, వేపూరి వెంక టరెడ్డి, యారా రవి, నల్ల యాదవ రెడ్డి, ఎర్ర ఆదిరెడ్డి ,వేముల పల్లి ఓదెలు, పుప్పాల శీను, పరుపాటి ప్రభాకర్ రెడ్డిలని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి చుక్క రమేష్ అజ్మీర్ రవీందర్ నాయక్ లో మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తమ శాసనసభ్యులకు కృషి చేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపి లక్ష్యంగా పనిచేస్తామన్నారు. పాత కొత్త తేడా లేకుండా అందరిని కలు పుకొని వెళ్లి బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

అక్షర దర్బార్, చిట్యాలతెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపై ఆనందాన్ని వ్యక్తం చేస్తూ చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చిత్రప టాలకు పాలాభిషేకం చేశారు. టపాసులు పేల్చి ఘనంగా సంబరాలు జరిపారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి మాట్లాడుతూ, "ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకుని బీసీలకు 42% రిజర్వేషన్ ప్రకటించిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు రుణపడి ఉన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధిక సంఖ్యలో గెలిపిస్తారు" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రముఖులు పాల్గొన్నారు:జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ రాష్ట్ర కార్యదర్శి పింగిలి జ్యోతి రెడ్డిజిల్లా ప్రతినిధి దొడ్డి కిష్టయ్య మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్ప్రధాన కార్యదర్శి గడ్డం కొమరయ్యగుం డపు రవీందర్ రెడ్డి, రాయకొమురు, బుర్ర లక్ష్మణ్ గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, పుల్లూరు సతీష్, దొబ్బేట్ అనిల్సీనియర్ నాయకులు అరేపల్లి మల్లయ్య, నరసింహా రాములు, సరిగ మల సది, గుర్రపు అశోక్, గుర్రపు నరసయ్య, చిలుముల రాజమౌళిమార్కెట్ కమిటీ డైరెక్టర్ మట్టికే రవీందర్కులాలగుల సంక్షేమ శాఖ అధ్యక్షులు పిట్టల సాంబయ్యజూకల్ గ్రామ అధ్యక్షులు సంతోష్, గోపగాని కోరయ్య, కొక్కుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్లకు అడ్మిషన్ ఎంపికలు

అక్షర దర్బార్, మహబూబాబాద్ : తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియం, ఎల్.బీ స్టేడియాల్లోని క్రీడా శిక్షణ కేంద్రాలలో 2025–26 విద్యా సంవత్స రానికి గాను ప్రవేశాల కోసం ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ఓలేటి జ్యోతి తెలిపారు. ఈ నెల 15, 16 తేదీల్లో గచ్చిబౌలి స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఎల్.బీ స్టేడియం ప్రాంగణాలలో ఈ ఎంపికలు జరుగనున్నాయని తెలిపారు. గచ్చిబౌ లి స్టేడియంలో హాకీ అకాడమీకి 24 మంది బాలురు, 24 మంది బాలికలు, అథ్లెటిక్స్ అకాడమీకి 15 మంది బాలురు, 15 మంది బాలికలను ఎంపిక చేయనున్నారు. ఎల్.బీ స్టేడియంలో హ్యాం డ్‌బాల్ అకాడమీకి 14 మంది బాలురు, ఫుట్‌బాల్ అకాడమీకి 24 మంది బాలురను ఎంపిక చేయనున్నారు. అభ్యర్థుల వయస్సు 12 నుంచి 16 సంవత్సరాల మధ్య ఉండాలి. వారు తెలంగాణకు చెంది న క్రీడాకారులు అయి ఉండాలి. ఎస్ఎస్ఎఫ్ సబ్ జూనియర్ నేషన ల్స్, SGFI నేషనల్స్ లేదా రాష్ట్ర క్రీడా సంఘాల ఆధ్వర్యంలో ని ర్వహించే రాష్ట్ర స్థాయి ఛాంపియన్‌షిప్‌లలో పాల్గొన్న వారికి ప్రాధా న్యత కల్పించబడుతుందని ఆమె పేర్కొన్నారు. ఎంపికలకు హాజర య్యే అభ్యర్థులు క్రీడా ధ్రువీకరణ పత్రం, చదువుతో సంబం ధిత స్టడీ సర్టిఫికేట్, తహసీల్దార్ లేదా మున్సిపల్ కార్పొరేషన్ జారీ చేసిన జన న ధ్రువీకరణ పత్రం, పది పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు లేదా నివాస ధ్రువీకరణ పత్రాలను తీసుకురావాలని సూచించారు.

# 'బాలాజీ'లో ప్రపంచ కాగితపు సంచుల దినోత్సవం




నర్సంపేట, అక్షర దర్బార్: నర్సంపేట రూరల్ మండలంలోని లక్నేపల్లిలోని బాలాజీ టెక్నో స్కూల్‌లో శనివారం ప్రపంచ కాగితపు సంచుల దినోత్సవాన్ని ఎన్‌సీసీ పదవ బెటాలియన్ ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు. సోషల్ సర్వీస్ అండ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ కార్యక్రమాల శ్రేణిలో ఎన్‌సీసీ థర్డ్ ఆఫీసర్ ఎం.డి. రియాజుద్దీన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పి. రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ "సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించాలంటే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి కాగితపు సంచులను వినియోగించాలి. ప్లాస్టిక్ కవర్లు భూమి, నీరు, గాలి కాలుష్యానికి ప్రధాన కారణం కావడమే కాకుండా, ప్రకృతి పరిరక్షణలో మనం కూడా పాత్ర వహించాలి" అని తెలిపారు. ఎన్‌సీసీ అధికారుడు ఎం.డి. రియాజుద్దీన్ మాట్లాడుతూ, ఈ రోజు నుంచి ఎన్‌సీసీ క్యాడెట్లు ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వాడకాన్ని పూర్తిగా మానుకుని పేపర్ బ్యాగుల వాడకాన్ని కొనసాగించేందుకు ప్రతిజ్ఞ చేశారని తెలిపారు. ఈ సందర్భంగా క్యాడెట్లు ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే హానులను తెలియజేస్తూ వివిధ చార్టులను ప్రదర్శించి సందేశాత్మకంగా ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, నాగరాజు, రాజేష్, రవీందర్ రెడ్డి, భాగ్యలక్ష్మి, రాజేందర్, పూర్ణిమ విజయ్, గౌతమ్, క్రాంతి కుమార్, రామ్మూర్తి, వ్యాయామ ఉపాధ్యాయుడు భవానీ చంద్ తదితరులు పాల్గొన్నారు.





## అమ్మ తల్లీ..
# నీకు బోనమే..!

- తెలంగాణలో బోనాల పండుగకు వేళాయె..
- ఊరూరా గ్రామదేవతలకు నైవేద్యాలు, ఊరేగింపులు
- మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మను కొలుస్తూ పారవశ్యం
- ఇంటింటా సందడే సందడి

అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి : తెలంగాణలోని పట్టణాలు, గ్రామాలు ఈ ఆషాఢ మాసంలో మహంకాళి, మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ రూపాలకు భక్తులు బోనాలు సమర్పిస్తారు. ఏటా జూలై– ఆగస్టు మధ్య జరిగే ఈ పండుగ తెలంగాణ సమాజ ఆధ్యాత్మిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తుంది. 1813లో ప్లేగు వ్యాధి నివారణ కోసం సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో మొదలైన ఈ సంప్రదాయం నేటికీ కొనసాగుతూ లక్షలాది మంది భక్తులను ఆలయాలకు ఆకర్షిస్తోంది. వేపాకులు, పసుపు, కుంకుమ, బియ్యం, బెల్లంతో రూపొందించే పవిత్ర నైవేద్యమైన బోనం కుండలను సంప్రదాయ చీరెల్లో అలంకరించిన మహిళలు తలపై మోసుకుంటూ ఊరేగింపుగా దేవాలయాలకు తీసుకెళ్తారు. భక్తులు జానపద దప్పులు, డ్రమ్స్ మ్రోగించగా, పోతరాజు దళాలు దేవత ఉగ్రతను సంహరిస్తూ ఉత్సాహభరిత నృత్యాలతో వీధులను కుదిపేస్తాయి. హైదరాబాద్‌లో లష్కర్ బోనాలు, గోల్కొండ కోట జగదాంబ ఆలయం, బల్కంపేట ఎల్లమ్మ ఆలయం, లాల్ దర్వాజ మాతేశ్వరి ఆలయం వంటి ప్రధాన దేవాలయాలు ఈ నెలంతా భక్తజనసంద్రాలతో నిండిపోతున్నాయి. బోనాలు కేవలం మతపరమైన పండుగ మాత్రమే కాకుండా, తెలంగాణ గర్వాన్ని, ప్రజల ఆత్మీయతను ప్రతిబింబించే సమాజ పండుగగా ప్రతీ తరానికి వారసత్వంగా కొనసాగుతోంది.

### - ఏ దేవతలకు బోనాలంటే..

ఏటా ఆషాఢ మాసం (జూలై–ఆగస్టు)లో నెల రోజుల పాటు తెలంగాణ ప్రజలు బోనాల పండుగ నిర్వహిస్తారు. మహంకాళి, మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ, పెద్దమ్మతల్లి వంటి ప్రాంతీయ శక్తి రూపాలుగా కొలుస్తారు. 1813లో ప్లేగు వ్యాధి సమయంలో ఉజ్జయిని మహంకాళి ఆలయంలో బోనాలు ప్రారంభమయ్యాయి. ఆషాఢంలో మహంకాళి తల్లి ఇంటికి వస్తుందని, భక్తులు గౌరవంతో నైవేద్యం సమర్పిస్తారు. బోనమంటే మట్టి లేదా ఇత్తడి కుండలో వేపాకులు, పసుపు, కుంకుమ, దీపంతో అలంకరించి బియ్యం, పాలు, బెల్లంతో చేసిన ప్రసాదం. బోనాల సమయంలో మహిళలు సంప్రదాయ చీరలు ధరించి తలపై బోనాలను మోసుకుని ఊరేగింపులు చేస్తారు. అమ్మవారికి గాజులు, చీరలు కూడా కానుకగా సమర్పిస్తారు. బోనాల సమయంలో పోతరాజు పాత్ర ఎంతో ఆకర్షణీయం. దేవతల సోదరుడే పోతరాజు. పోతరాజు కట్టి ఇప్పటికీ కళాకారులు శరీరానికి పసుపు, సింధూరం అర్చి, డప్పు వాయిద్యాలతో దుష్టశక్తులను త్రోసే శక్తివంతమైన నృత్యం చేయడం మనం చూస్తాం. హైదరాబాద్‌లోని గోల్కొండ కోటలోని జగదాంబ ఆలయం, బల్కంపేట ఎల్లమ్మ ఆలయం, ఉజ్జయిని మహంకాళి ఆలయం, చిలకలగూడ పోచమ్మ ఆలయం, లాల్ దర్వాజ మాతేశ్వరి ఆలయం, అక్కన్న –మాదన్న ఆలయం, గన్‌ఫౌండ్రీ ముత్యాలమ్మ ఆలయంలో ఏటా బోనాలు ఘనంగా జరుగుతాయి. నాల చివరి రోజు ఘటం నిమజ్జనం ద్వారా ముగింపు వేడుక అట్టహాసంగా జరుగుతుంది. బోనాల సమయంలో తెలంగాణ వ్యాప్తంగంతా జానపద పాటలు, డప్పులు, భక్తి నృత్యాలు, వేప ఆకులతో వీధులు, కుంటుంబ విందులు మస్తుగా ఉంటాయి. తెలంగాణ వచ్చిన తర్వాత 2014లో అప్పటి ప్రభుత్వం బోనాల పండుగను అధికారికంగా రాష్ట పండుగగా ప్రకటించింది. అప్పటి నుంచి ఏటా మరింత సంబురంగా బోనాల వేడుకలు జరుగుతున్నాయి.



# మృతుడి కుటుంబానికి బీజేపీ నేత రాణా ఆర్థిక సాయం

అక్షర దర్బార్, దుగ్గొండి : దుగ్గొండి మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన పుట్టపాక రవి శనివారం అనారోగ్యంతో మృతిచెందారు. ఈ నేపథ్యంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించేందుకు బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోవుల రాణా ప్రతాపరెడ్డి గ్రామానికి వెళ్లారు. పుట్టపాక రవి కుటుంబానికి రూ. 5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన రాణా ప్రతాప్ రెడ్డి, కుటుంబ సభ్యులకు భరోసా కలిగిస్తూ తమ పార్టీ తరపున అవసరమైన సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు కథారాబాజీ చిరంజీవి, కొండపాక మధు, మండల ఉపాధ్యక్షులు పొగాకు విగ్నేష్, సకినాల నరేష్, మాదం భాస్కర్, కార్యదర్శి ఇజ్జగిరి వేణు, సీనియర్ నాయకులు జగదీష్, బట్టి రాజు, తిమ్మాపురం శ్రీనివాస్, బుసరీ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీలకు 42% రిజర్వేషన్ చారిత్రాత్మకం

### కాంగ్రెస్ శాయంపేట మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి

అక్షర దర్బార్, శాయంపేట : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు చారిత్రాత్మకమని, సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శాయంపేట అంబేద్కర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయగా, ఈ కార్యక్రమాన్ని బీసీ సెల్ అధ్యక్షుడు లడే రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ, బీసీలకు న్యాయం చేయడంలో కాంగ్రెస్ తన మాట నిలబెట్టుకున్నదని, రేవంత్ రెడ్డి చేపట్టిన కులగణన రాష్ట్రానికి ఆదర్శమన్నారు. కార్యక్రమంలో వైనాల కుమారస్వామి, చిందం రవి, బాసని శాంత, మార్కండేయ, రఫీ, మామిడి సుదర్శన్, రాజేందర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ ఉద్యమాలకు దిక్సూచి ఓంకార్



అక్షర దర్బార్, ములుగు : రైతాంగ భూపోరాటాలకు మార్గదర్శిగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ చిరస్మరణీయులుగా నిలిచారని ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. ములుగు గిరిజన భవనంలో శనివారం జరిగిన ఏఐకేఎఫ్ రాష్ట్ర సదస్సులో "ఓంకార్ గారి పాత్ర" అంశంపై ఆయన ప్రసంగించారు. 1.67 లక్షల ఎకరాల భూమిని పేదలకు కల్పించడంలో, పోడు భూముల హక్కుల కోసం, 1/70 చట్టం, పిసా చట్టం, ఆరవ షెడ్యూల్ అమలులో ఓంకార్ పోరాటం చిరస్మరణీయం అన్నారు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన అసెంబ్లీలో "టైగర్"గా గళమెత్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వల్లపు ఉపేందర్ రెడ్డి, పెద్దారపు రమేష్, తుమ్మల వెంకట్ రెడ్డి, పాయం చిన్న, చంద్రన్న, సోమిడి శ్రీనివాస్, గోనె కుమారస్వామి, ఎన్. రెడ్డి, గుండెబోయిన చంద్రయ్య, కుసుంబ బాబురావు, వంగళ రాధసుధ, కన్నం వెంకన్న, తుకారం నాయక్, కర్ర రాజిరెడ్డి, గడ్డం నాగార్జున, మంద రవి, నీల రవీందర్, నాగేల్లి కొమురయ్య, మాస్ సావిత్రి, మహమ్మద్ రాజా సాహెబ్, సుంచు జగదీశ్వర్, చిర్ర సూరి, వక్కల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడుపొద్దు

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**




అక్షరదర్బార్, హనుమకొండవాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, అది ప్రాణాంతకానికి దారి తీస్తుందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హితవు పలికారు. ట్రైసిటీ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిరోధానికి పోలీసులు కఠినంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ నెల 5వ తేదీ నుంచి వారం రోజుల్లో 490 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు కాగా, 22 మందికి జైలు శిక్ష, రూ.4.46 లక్షల జరిమానాలు విధించబడ్డాయని వివరించారు.హనుమకొండలో: 182 కేసులు, 8 మందికి జైలు, రూ.2,05,100 జరిమానా వరంగల్‌లో: 126 కేసులు, 9 మందికి జైలు, రూ.1,55,000 జరిమానా కాజీపేటలో: 125 కేసులు, 5 మందికి జైలు, రూ.1,16,700 జరిమానాడ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో మొదట ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్‌లో కౌన్సిలింగ్, అనంతరం న్యాయమూర్తి ఎదుట హాజరు చేస్తామని చెప్పారు."మీ కుటుంబ భద్రతే మాకు ప్రాముఖ్యం. మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా మీరు, ఇతరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టవచ్చు. ఇది శాశ్వత నష్టాలకు దారితీస్తుంది" అంటూ వాహనదారులను హెచ్చరించారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి : గండ్ర

అక్షర దర్బార్, రేగొండ: రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన జిల్లా కేంద్రంలోని క్యాంప్ ఆఫీసులో గోరి కొత్తపల్లి గ్రామ ఎంపీటీసీ పరిధిలోని ముఖ్య నాయకులతో కలిసి ప్రత్యేక సమావేశం అయ్యారు.త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగర వేయాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో ఆదరణ ఉన్నవారికే టికెట్లు వస్తాయని, కష్టపడి పని చేసే కార్యకర్తలకే అధికారం దక్కుతుందని అన్నారు. ఎన్నికల్లో క్రమశిక్షణ తప్పిన వారినీ ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే గండ్ర హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య,మండల అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# పరిషత్ ఎన్నికల తర్వాతే సర్పంచ్ ఎన్నికలు..!

- తెలంగాణలో మొదలైన ఎన్నికల సందడి
- ఎన్నికలపై క్లారిటీ ఇచ్చిన ఎన్నికల కమిషన్

అక్షర దర్బార్, నర్సంపేట: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల వేడి మొదలైంది. తాజాగా రాష్ట్ర ఎన్నికల ప్రక్రియపై నెలకొన్న అనుమానాలకు తెరపడింది. ముందుగా జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధమవుతుండగా, సర్పంచ్ ఎన్నికలు తర్వాత జరగనున్నట్లు స్పష్టత వచ్చింది. రాష్ట్రంలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయనున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. ఈ కేటాయింపుల ప్రక్రియ పూర్తయ్యేంతవరకూ గ్రామ పంచాయతీ ఎన్నికలు కొంత ఆలస్యం కావొచ్చని ఎన్నికల నిర్వహణ అధికారులు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్రంలో 12,769 గ్రామ పంచాయతీలు, 614 మండల పరిషత్తులు, 33 జిల్లా పరిషత్తులు ఉండగా, రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తైన తర్వాతే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలన్నది యాజమాన్య ఆలోచనగా తెలుస్తోంది. ఆగస్ట్ నెలాఖరులోగా జిల్లా, మండల పరిషత్ ఎన్నికలు పూర్తి చేసి, అనంతరం పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే అవకాశముంది.

**అభ్యర్థుల్లో సందిగ్ధత**

ఈ ప్రాసెస్ అభ్యర్థుల్లో సందిగ్ధతను రేకెత్తిస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలైన రిజర్వేషన్లు కొనసాగుతాయా? లేక ప్రస్తుతం కాంగ్రెస్ అమలు చేయబోయే 42 శాతం బీసీ రిజర్వేషన్ల ప్రక్రియలో కొత్త కేటాయింపులు వస్తాయా? అన్నదానిపై స్పష్టత లేకపోవడంతో అభ్యర్థులు అసమాధానంగా ఉన్నారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయోకూడా ఖచ్చితత లేకపోవడంతో ఎవరికి ఏ స్థానంలో పోటీ చేయాలో నిర్ణయం తీసుకోవడంలో అభ్యర్థులు గందరగోళానికి గురవుతున్నారు. సర్పంచ్ ఎన్నికల కంటే ముందే జరగనున్న పరిషత్ ఎన్నికల్లో పోటీ చేయాలా లేక పంచాయతీ ఎన్నికల దాకా ఆగాలా అన్నదానిపై అభ్యర్థుల్లో చర్చ నడుస్తోంది.

**త్వరలో క్లారిటీ**

రాష్ట్ర ఎన్నికల నిర్వహణ అధికారుల నుంచి త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం. దీంతో ప్రజాప్రతినిధులుగా ప్రజల మధ్య నిలబడాలని ఆశపడుతున్న అభ్యర్థుల్లో నెలకొన్న సందిగ్ధతకు ముగింపు కలిగే అవకాశం ఉంది.

# లింకు భారం

- పీఏసీఎస్ ల్లోనూ యూరియా లింకు అమ్మకాలు
- రెండు యూరియా బస్తాలకు ఒక నానో యూరియా బాటిల్ లింకు
- ఒక నానో యూరియా బాటిల్ ఎమ్మార్పీ రూ.225
- విధి లేని పరిస్థితుల్లో రైతులు నానో యూరియా కొనుగోలు
- లింకు విక్రయాలతో ఆర్థికంగా అదనపు భారం పడుతుందని ఆవేదన




అక్షరదర్బార్, పరకాల : ఈ ఏడాది రైతులు యూరియా కొరత ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా ఖరీఫ్ సీజన్ ఆరంభం నుంచే తమను యూరియా కష్టాలు వెంటాడుతుండటం కర్షకులను కలవరపరుస్తుంది. మార్కెట్ లో అన్నదాతకు యూరియా దొరకడం లేదు. ఇదే అదనగా ఎరువుల వ్యాపారులు కొందరు కృత్రిమ కొరత సృష్టించి ఎమ్మార్పీ ఉల్లంఘిస్తున్నారు. యూరియా రేటు పెంచి అమ్ముతున్నారు. ఒక్కో యూరియా బస్తా ఎమ్మార్పీ 266.50కాగా రూ.300 నుంచి రూ.350 వరకు విక్రయిస్తున్నట్లు తెలిసింది. అంతేకాదు పురుగుమందులు, ఇతర ఎరువులను లింకు పెట్టి యూరియా అమ్ముతున్నారు. దీంతో అవసరం లేకపోయినా యూరియా కోసం లింకు పెట్టిన పురుగుమందులు ఇతర ఎరువులను కొనుగోలు చేయాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు. యూరియాను ఎమ్మార్పీ కంటే ఎక్కువ రేటుపై, లింకు పెట్టి అమ్మటం వల్ల ఆర్థికంగా రైతులపై అదనపు భారం పడుతుంది. ఈ క్రమంలో రైతులను ఆదుకోవాల్సిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పీఏసీఎస్)లు కూడా తమపై అదనపు ఆర్థిక భారం మోపుతుండటం పట్ల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**- నానో యూరియా లింకు**

మార్కెట్లో యూరియా కొరత ఉన్న తరుణంలో ప్రభుత్వం పీఏసీఎస్ లు, ఇతర సొసైటీల ద్వారా రైతులకు యూరియా అమ్మకాలను చేపట్టింది. వీటి ద్వారా ఒక్కో రైతుకు రెండు బస్తాల యూరియా విక్రయిస్తుంది. రెండు బస్తాల యూరియా కోసం రైతులు ఒక రోజంతా క్యూలో నిలబడాల్సిన పరిస్థితి కొనసాగుతుంది. ఇది చాలదన్నట్లు తాజాగా పీఏసీఎస్ లు, సొసైటీల ద్వారా యూరియా పొందుతున్న రైతులకు నానో యూరియాను లింకు పెట్టడం మొదలైంది. శనివారం పరకాల పీఏసీఎస్ ద్వారా రైతులకు యూరియా అమ్మకాలు జరిగాయి. ఒక్కో రైతుకు రెండు బస్తాల చొప్పున యూరియా విక్రయించారు. అయితే ఇక్కడ యూరియా పొందిన రైతులకు నానో యూరియా లింకు పెట్టారు. ఒక 500 మిల్లీలీటర్ల నానో యూరియా బాటిల్ ఎమ్మార్పీ రూ.225 ఉంది. రెండు బస్తాలు పొందిన ఒక్కో రైతుకు ఒక నానో యూరియా బాటిల్ అంటగట్టారు. విధిలేని పరిస్థితిలో అవసరం లేకపోయినా రెండు యూరియా బస్తాల కోసం రైతులు ఒక నానో యూరియా బాటిల్ ను కొనుగోలు చేయక తప్పలేదు. ఈ లింకు వల్ల ఆర్థికంగా తమపై అదనపు భారం పడుతుందని రైతులు కుమిలిపోతున్నారు. ఆర్థికంగా రైతులకు తోడ్పడాల్సిన పీఏసీఎస్ లు కూడా లింకు పెట్టి యూరియా అమ్మకాలు జరుపుతుండటాన్ని తీవ్రంగా నిరసించారు. ముఖ్యంగా ఒక్కో నానో బాటిల్ పై చిల్లర లేదని అదనంగా కొంత డబ్బు తీసుకుంటున్నారని కూడా రైతులు చెబుతున్నారు. ఏది ఏమైనా పీఏసీఎస్ లు రైతులకు యూరియాతో నానో యూరియాను లింకు పెట్టడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది.



# గ్రేటర్ ప్రెస్ క్లబ్ లో రక్త పరీక్షలు

**- మెగా హెల్త్ క్యాంపునకు ఏర్పాట్లు**

అక్షరదర్బార్, హనుమకొండ: గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సభ్యుల కోసం నిర్వహించ తలపెట్టిన మెగా హెల్త్ క్యాంప్ నకు ముందస్తు స్క్రీనింగ్ లో భాగంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో శనివారం ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు సభ్యుల రక్త నమూనాలు సేకరించారు. ఈ పరీక్షల ఆధారంగా ఆదివారం నిపుణులైన వైద్యులు పరీక్షించి అవసరమైన వైద్యం అందించనున్నారు. 124 మంది సభ్యులు రక్త పరీక్షలకు హాజరయ్యారు. క్లబ్ లో సభ్యుల రక్త పరీక్షల సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బొల్లె అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం, బొడిగె శ్రీను, కొడిపెల్లి దుర్గాప్రసాద్ రావు, యంసాని శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీలు సంపెట సుధాకర్, పెద్దపెల్లి వరప్రసాద్, పొడిచెట్టి విష్ణు వర్ధన్, ఈసీ మెంబర్లు పీరగోని హరీష్, దొమ్మటి శ్రీకాంత్, జనగాని ఆంజనేయులు, ఎండీ నయాం పాషా, కందుకూరి సంజీవ్, నన్నపనేని భరత్, వివిధ సంఘాల నేతలు గాడిపెల్లి మధు, కంకణాల సంతోష్, వల్లాల వెంకటరమణ, తోట సుధాకర్, వర్దెల్లి లింగయ్య, గడ్డం కేశవమూర్తి, దుంపల పవన్, అచ్యుత రఘునాథ్, మైదం సుధాకర్, కట్ట రాజు, రామకృష్ణాచారి, ప్రభాకర్, రామాచారి, సాజిద్, టీవీ రాజు ఉన్నారు.

**- క్లబ్ ను సందర్శించిన పశ్చిమ ఎమ్మెల్యే**

ఆదివారం నిర్వహించనున్న మెగా హెల్త్ క్యాంప్ లో భాగస్వామ్యం కావాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని కోరగా ఆయన శనివారం క్లబ్ కు వచ్చి జర్నలిస్టుల హెల్త్ క్యాంప్ ఏర్పాట్లను పరిశీలించారు. అధ్యక్షుడు వేముల నాగరాజు తదితర జర్నలిస్టులతో మాట్లాడారు. జర్నలిస్టులు ఏ సమస్య ఉన్నా తనకు తెలియజేయాలని చెప్పారు. జర్నలిస్టులకు అండగా నిలుస్తానని అన్నారు. ఆదివారం ప్రముఖ కార్పొరేట్ ఆస్పత్రులకు చెందిన వైద్యులు... ఆదివారం ప్రముఖ కార్పొరేట్ హాస్పిటల్స్ డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ వివేక్, డాక్టర్ కూరపాటి మధు, డాక్టర్ అనిల్ రెడ్డి, న్యూరో ఫిజిషియన్లు డాక్టర్ వినయ్ కుమార్ గౌడ్, డాక్టర్ శ్రీచరణ్, డాక్టర్ నర్సింగరావు, గ్యాస్ట్రో, ఫిజిషియన్లు డాక్టర్ సుమన్, డాక్టర్ సుమన్, డాక్టర్ వైద్యం గౌతమ్ తదితరులు మెడికల్ క్యాంపులో క్లబ్ సభ్యులకు వైద్య సేవలు అందించనున్నారు. కార్డియాక్ డాక్టర్లతో పాటు ఈసీజీ మెషిన్లు, టూడీ ఈకో మెషిన్ సైతం క్లబ్ లో అందుబాటులో ఉంటుందని, సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధ్యక్షుడు నాగరాజు కోరారు.